# 2020-21 PRESS NOTES



విద్యార్థుల నుంచి రక్తనమూనాలు సేకరిస్తున్న వైద్యసిబ్బంది

## రక్త గ్రూపు నిర్ధరణ చేయించుకోవాలి

**పురపాలక కార్యాలయ ప్రాంతం (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే:** ప్రతి ఒక్కరూ ముందుగానే రక్త గ్రూపు నిర్ధరణ పరీక్షలు చేయించుకోవాలని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ డి.వి.ఎస్.లక్ష్మి అన్నారు. స్థానిక దాసరి నారాయణరావు మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ క్యాంప్‌లో భాగంగా విద్యార్థులకు మంగళవారం రక్త గ్రూపు నిర్ధరణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమైనా, దానం చేయాల్సి వచ్చినా గ్రూపు నిర్ధరణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్.విజయదీపిక, షేక్ జరీనాబేగం, సిహెచ్.సుందరరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## డీఎన్నార్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ నాగమణి

**యడ్లబజారు (పాలకొల్లు పట్టణం), న్యూస్‌టుడే:** జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ సిహెచ్.నాగమణి శనివారం తెలిపారు. ఆంగ్ల వ్యాసరచన పోటీల్లో టి.సోఫీ రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి ప్రశంసాపత్రం, రూ.5వేలు నగదు బహుమతి సాధించారన్నారు. జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి పొందిన టి.సోఫీ రూ.3వేలు నగదు బహుమతి అందుకుందన్నారు. ఆంగ్ల వక్తృత్వం జిల్లాస్థాయి పోటీల్లో ఎం.దుర్గ ప్రథమ బహుమతి, రూ.3వేలు నగదు, తెలుగు వక్తృత్వం పోటీల్లో టి.సరస్వతి తృతీయస్థానం సాధించి రూ.1500 నగదు బహుమతి అందుకున్నట్లు ఆమె వివరించారు. విజేతలను కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు అభినందించారు.

## స్త్రీ విద్యతోనే కుటుంబ ప్రగతి



విద్యార్థినులనుద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ నాగమణి

పాలకొల్లు సెంట్రల్: స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ నాగమణి మాట్లాడుతూ జనాభా పెరుగుదల వల్ల భవిష్యత్‌లో కలిగే నష్టాలపై విద్యార్థినులకు వివరించారు. స్త్రీ విద్యావంతురాలైతే ఆ కుటుంబం అంతా విద్యావంతులైనట్లేనని అన్నారు. చిన్న కుటుంబం చింతలేని కుటుంబం అని అన్నారు. ప్రస్తుత సమాజంలో స్త్రీ నిష్పత్తి తగ్గిపోవడం బాధాకరమని అన్నారు. ప్రస్తుతం భారతదేశంలో యువత తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. పి సాయిబాబా, ఎస్‌పి రాంద్, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.




నివాళులర్పించారు.

# డీఎన్నార్‌లో కోవిడ్-19 సేవా కార్యక్రమాలు ప్రారంభం



**రాహుల్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న డీఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి**

పాలకొల్లు సెంట్రల్: స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కోవిడ్–19 సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. కార్యక్రమాలు వారం పాటు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ సీహెచ్ నాగమణి తెలిపారు. ఆదివారం పట్టణంలోని రాహుల్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త డీవీఎస్ లక్ష్మి, అధ్యాపకులు ఎస్.లక్ష్మి, సీహెచ్ సుందర్ సింగ్, పి.సాయిబాబు, కె.రంగారావు, జి.శైలజ, షేక్ బేగం, ఆర్.శ్రీదేవి, మదన్‌మోహన్ పాల్గొన్నారు.

సాక్షి పశ్చిమగోదావరి Mon, 07 September 2020
https://epaper.sakshi.com/c/54773077

న్నారు. అనంతరం అవగాహన
నాగరాజు, పూర్ణేంద్ర, కేవైఎస్ఎస్
ంది పాల్గొన్నారు.
ట్టణంలోని డీఎన్నార్ కళాశాల
్స్‌పై అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ
ర్మలు గోకరాజు నరసింహరాజు,
మహమ్మారిని తరిమికొట్టాలని
మాట్లాడుతూ హెచ్ఐవీ నివార
. పి.రామకృష్ణంరాజు, ఎంవీఎస్.
రావు, ఎస్.అనిల్‌దేవ్, సోమయ్య,
పాల్గొన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక
ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు
కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సత్యనా
దితరులు పాల్గొన్నారు.
సంస్థల ఆధ్వర్యంలో అవగాహన
స్ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్
ర్యాలీ నిర్వహించారు. డీఎస్ఆర్

## విద్యా సంస్థలు, వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్. నాగమణి ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించారు. ఎం.శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నందుల రమణి ఆధ్వ ర్యంలో హెచ్ఐవి బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేశారు.

● నరసాపురం టౌన్: ప్రజల్లో అవగాహన కల్పించడంతోనే ఎయిడ్స్ మహమ్మర్ని నిర్మూలించగలమని పలువురు పేర్కొన్నారు. వైద్య ఆరోగ్య, శాఖ, టీజీటీఎస్, వైఎన్ కళాశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించారు. రుస్తుంబాద అస్పత్రిలో ఐసీటీసీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆస్పత్రి వద్ద ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ పి.సూర్యనారాయణ, కోఆర్డినేటర్ జేసు ప్రసాద్, అస్పత్రి సిబ్బంది ఉన్నారు. వైఎన్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల ప్రిన్సి పాల్ మహేశ్వరి ఆధ్వర్యంలో అధ్యాపకులు రామ్మోహన్‌రావు, మల్లేశ్వరరావు, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు. టీజీటీఎస్ మహిళా కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో

ఆంధ్రజ్యోతి Wed, 02 December 2020
https://epaper.andhrajyothy.com/c/56742235